ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 25.07.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన రాజీనామాను ఈరోజు ప్రధానమంత్రి నరేంద్రమోదీకి సమర్పించారు.

2. దేశమే ప్రధానం, పార్టీ తర్వాత అనేదే తమ పార్టీ సిద్ధాంతమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పునరుద్ఘాటించారు.

3. ఎన్ నినో ప్రభావంతో రాబోయే నీటి సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క సూచించారు.

4. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందంటూ వస్తున్న వార్తల్లో ఏమాత్రం నిజం లేదని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

**PRADHAN RESIGNATION:**

కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన రాజీనామాను ఈరోజు ప్రధానమంత్రి నరేంద్రమోదీకి సమర్పించారు. గత పది రోజులుగా విద్యార్థులు చేస్తున్న నిరసనల నేపథ్యంలో నెలకొన్న పరిస్థితి తనను తీవ్రంగా బాధించిందని , ఇది తనకు గౌరవానికి సంబంధించిన విషయం కాదని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద , దేశవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితిని , దానిని

దేశ వ్యతిరేక శక్తులు దుర్వినియోగం చేయకుండా నిరోధించాలనే లక్ష్యంతో , అలాగే ఒక్క విద్యార్థి భవిష్యత్తు కూడా చట్టపరమైన చిక్కుల్లో పడికుండా చూసేందుకు , తాను ప్రధానమంత్రికి తన రాజీనామాను సమర్పించాలని నిర్ణయించుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రధానమంత్రి మార్గదర్శకత్వం, విశ్వాసం, నిరంతర మద్దతుకు ప్రధాన్ కృతజ్ఞతలు తెలిపారు. నీట్-యూజీ పరీక్ష 2026లో అవకతవకలు జరిగిన నేపథ్యంలో , ప్రభుత్వం దర్యాప్తును సీబీఐకి అప్పగించి, పరీక్షను రద్దు చేసిందని ప్రధాన్ తెలిపారు. వచ్చే ఏడాది నుంచి పరీక్షను కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ప్రధాన్ తెలిపారు.

**NSD**

**BANDI SANJAY:**

కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా నేపధ్యంలో తమ పార్టీ ప్రధాన సిద్ధాంతం దేశమే ప్రధానం, పార్టీ తర్వాత అని కేంద్ర మంత్రి బండి సంజయ్ సామాజిక మాద్యమం ద్వారా తెలియజేశారు. పదవులు తాత్కాలికమని ప్రజల నమ్మకమే తమకు ముఖ్యమని అన్నారు. విద్యార్థి కార్యకలాపాల నుండి కేంద్ర మంత్రిగా దశాబ్దాలుగా ధర్మేంద్ర ప్రధాన్ అందించిన సుధీర్ఘ సేవలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రజాస్వామ్యం ప్రజల అభిప్రాయాన్ని గౌరవించడం, తగిన బాధ్యతలను స్వీకరించడమే నిజమైన ప్రజాస్వామ్యమని ఆయన అన్నారు.

DESK

**MANN KI BAAT** :

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 136 సంచిక. ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ

YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది. తిరిగి రాత్రి 8 గంటలకు తెలుగు అనువాదం పున ప్రసారమవుతుంది.

**NSD**

**MISSION BHAGIRATHA:**

ఎన్ నినో ప్రభావంతో రాబోయే నీటి సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క సూచించారు. ఈరోజు ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ... క్షేత్రస్థాయి పరిశీలనలు చేసి పైప్ లైన్ మరమ్మత్తులు వేగంగా జరిగేలా చూడాలని, 16వ ఆర్థిక సంఘ నిధులతో త్రాగునీరు, వర్షపు నీటి నిల్వలను పెంచేందుకు ఏర్పాట్లు చేయాలని, గిరిజన ప్రాంతాల్లో వారానికి ఒకసారి పర్యటించాలని, మంత్రి అన్నారు. ఏర్పాట్లలో  నిర్లక్ష్యాన్ని సహించబోమని స్థానిక ప్రతినిధులతో వాట్సాప్ ద్వారా సంప్రదింపులు జరపాలని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా జలాశయాలలో వంద రోజులకు సరిపడ నీటి నిల్వలు ఉన్నాయని అధికారులు తెలియజేశారు.

DESK

**RAMACHANDER RAO:**

ప్రశ్నా పత్రాల లీకేజీలను నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం 2024లో చట్టాన్ని తీసుకొచ్చిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. ప్రతిపాదించిన మార్పుల ప్రకారం ప్రశ్నా పత్రాల లీకేజీకి బాధ్యులైన వారికి 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు 15 కోట్ల రూపాయల జరిమానా కూడా విధించబడుతుందని తెలియజేశారు. పరీక్షలలో జరిగే అవకతవకలను నివారించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులను, కఠిన చర్యలను చేపట్టిన ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

DESK

**SIRCILLA:**

సిరిసిల్ల పట్టణంలో డిఎస్పీ నాగేంద్రచారి ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు.  శాంతి భద్రతల పరిరక్షణ , అసాంఘిక కార్యకలాపాల నియంత్రణే లక్ష్యమని

తెలిపారు. సరైన పత్రాలు , నంబర్ ప్లేట్లు లేని 60 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాప్ లను సీజ్ చేశారు. అనుమానాస్పాద కార్యకలాపాల నుంచి మాదక ద్రవ్యాల గురించి ఏ సమాచారం ఉన్న పోలీసులకు తెలియజేయాలని, స్వీయ రక్షణ కోసం కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

పిటిసి, సిరిసిల్ల

**PRATIMA SINGH:**

మెదక్ జిల్లా, రామాయంపేటలో 2 00 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనుల ను జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పరిశీలించారు. నాణ్యమైన విద్యకు ప్రాధాన్యత నిస్తూ రాబోయే విద్యా సంవత్సరానికి పనులు పూర్తయ్యేలా అదనపు కార్మికులను నియమించాలని ఆమె అధికారులను ఆదేశించారు.

పిటిసి, మెదక్

**SC, ST Commission:**

జగిత్యాల జిల్లా చింతలపేటలో హత్యకు గురైన కర్రె సునీత కుటుంబాన్ని రాష్ట్ర ఎస్సీ , ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పరామర్శించారు. బాధిత కుటుంబానికి ఎస్సీ , ఎస్టీ చట్టం ప్రకారం పరిహారం , పునరావాసం అందించాలని , ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరిపి నిందితులకు కఠినశిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకు ని వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బైట్ ... బక్కి వెంకటయ్య

పిటిసి, జగిత్యాల

**SP ROHIT RAJ :**

మహిళలు, బాలికల భద్రతను మరింత బలోపేతం చేసేందుకు చేపట్టనున్న "పోలీస్ అక్క" కార్యక్రమంపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఈరోజు అవగాహన కల్పించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నియమితులైన మహిళా కానిస్టేబుళ్లు విద్యాసంస్థలను క్రమం తప్పకుండా సందర్శించి విద్యార్థులతో స్నేహపూర్వకంగా మమేకమై వారి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. పోక్సో చట్టం , మాదకద్రవ్యాలు, ర్యాగింగ్, బాల్య వివాహాలు , మానవ అక్రమ రవాణాపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని , షీటీమ్ తో సమన్వయంతో పని చేయాలని సూచించారు.

పిటిసి, కొత్తగూడెం

**BEAUTIFICATION :**

రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందంటూ వస్తున్న వార్తల్లో ఏమాత్రం నిజం లేదని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ప్లాట్ల అమ్మకాలు 40 శాతం పెరిగాయని, మూసీనదీ తీర సుందరీకరణ, మెట్రో విస్తరణ వంటి కీలక సదుపాయాలను ప్రస్తావిస్తూ... పట్టణాభివృద్ధికి, పేదలకు ఇందిరమ్మ గృహాలను అందించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి అన్నారు.

DESK

**PONGULETI:**

క్యూర్ ప్రాంతంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్స్ గృహ నిర్మాణ పథకానికి సంబంధించి దరఖాస్తుదారులకు సమాచారాన్ని అందించేందుకు ప్రత్యేక హెల్ప్ లైన్ 040 24603572 ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. క్యూర్ ప్రాంతంలో 10 సంవత్సరాలుగా నివసిస్తూ 6 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్న పేదల కోసం ఈ పథకాన్ని రూపొందించారు. మొదటి దశలో 16 నియోజకవర్గాల్లో 7,680 ఫ్లాట్లను నిర్మిస్తారు. మీ సేవ కేంద్రాల్లో ఆదార్ నంబర్ వివరాలు సమర్పించి 10 వేల రూపాయల రుసుముతో దరఖాస్తు సమర్పించవచ్చని తెలియజేశారు.

DESK

**ASHISH SANGWAN :**

జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ సమాచారంలో ఖచ్చితత్వాన్ని పాటించాలని కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రత్యేక శిక్షణా కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ... జిల్లా జనగణన హ్యాండ్‌బుక్-DCHB తయారీలో సమాచార సేకరణను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ.. నాణ్యత , ఖచ్చితత్వం, పారదర్శకత పాటించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా సామాజిక , ఆర్థిక, భౌగోళిక, పరిపాలనా వివరాలకు ఈ హ్యాండ్‌బుక్ ప్రామాణిక, ఆధార గ్రంథమని, సంబంధిత శాఖల సమన్వయంతో నిర్ణీత గడువులో నివేదికలు సమర్పించాలని అన్నారు.

పిటిసి, కామారెడ్డి

**జాటోత్ హుస్సేన్ నాయక్**

మారుమూల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు 50 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఈసీఐఎల్ సంస్థ సీఎస్ఆర్ నిధులతో 60 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన అత్యాధునిక ఐసీయూ అంబులెన్స్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ...

బైట్ ... జాటోత్ హుస్సేన్ నాయక్, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు

పిటిసి, మహబూబాబాద్

**VATTIVAGU PROJECTS :**

ఆసిఫాబాద్ జిల్లాలోని కొమరం భీమ్ ప్రాజెక్టుతో పాటు వట్టివాగు ప్రాజెక్టులను రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ పరిశీలించారు. అధికారులను అడిగి నీటిమట్టం వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... ఎ ల్ ని నో పరిస్థితుల నేపథ్యంలో ప్రాజెక్టుల పూర్తిస్థాయి నీటిమట్టం ఇంకా చేరుకోలేదన్నారు. వ్యవసాయ అధికారులు ఇచ్చిన సూచనలు ,

సలహాలు పాటిస్తూ రైతులు పంటలు వేసుకోవాలన్నారు. ప్రాజెక్టు మరమ్మతులకు నిధులు కేటాయించి రైతులకు మేలు జరిగేలా చూస్తామన్నారు.

పిటిసి, ఆసిఫాబాద్

**VANA MAHOTSAVAM :**

ప్రతిష్టాత్మక వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ మెట్రో పొలిటన్ డెవల్ మెంట్ అథారిటీ హెచ్ఎండిఏ, లక్ష కుటుంబాలకు, ప్రతి ఇంటికి 3 పండ్ల మొక్కలు, రెండు ఔషధ మొక్కలను పంపిణి చేస్తోంది. సంక్షేమ సంఘాలు, స్వచ్ఛంద సంస్థల సహాయంతో జరుగుతున్న ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ సహాయ సంచాలకులు డి. చక్రపాణిని సంప్రదించడం ద్వారా ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొనవచ్చు.

DESK

**WEATHER :**

రేపటి నుంచి 29 వరకు హైదరాబాద్‌లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో 30 నుండి 40 కిలో మీటర్ల వేగంతో తీవ్ర గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేసింది. ఇదే సమయంలో తెలంగాణలోని ఉత్తర, పశ్చిమ, తూర్పు జిల్లాలకు భారీ వర్ష సూచనతో ఐఎండీ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

Desk



**PRADHAN RESIGNATION:** Union Education Minister Dharmendra Pradhan has resigned and tendered his resignation to Prime Minister Narendra Modi today. In a social media post, Mr Pradhan said he was pained by the prevailing situation following the students’ protests over the past ten days, adding that it was not a matter of prestige for him. He said that, considering the situation at Jantar Mantar in New Delhi and across the country, and with the aim of preventing anti-national forces from exploiting it, as well as ensuring that not a single student’s future gets entangled in legal complexities, he decided to tender his resignation to the Prime

Minister. Mr Pradhan also expressed his gratitude to the Prime Minister for his guidance, trust and constant support. He said that service to the nation is the highest priority of his life and that he will remain forever dedicated to it. Mr Pradhan said that following the irregularities in the NEET-UG Examination 2026, the Government handed over the investigation to the CBI and cancelled the examination. The Government also announced a fresh date for the re-examination. He added that the Government has decided to conduct the examination in Computer-Based Test (CBT) mode from next year. NSD 16

**BANDI SANJAY :** Bandi Sanjay reacted on social media regarding Union Education Minister Dharmendra Pradhan's resignation, stating that their party's core ideology remains "Nation First, Party Next, Self Last." Emphasizing that positions are temporary while public trust is paramount, he commended Pradhan's decades of dedicated service from student activism to key cabinet roles and expressed gratitude for his contributions. He added that under Prime Minister Narendra Modi's leadership, democracy truly means respecting public voice and taking responsibility when required. Meanwhile, student demands for Pradhan's resignation over the NEET paper leak were finally met as he announced his stepping down from office. Desk 10

**MANN KI BAAT** : Prime Minister Narendra Modi will share his thoughts with the people in the country and abroad in the Mann Ki Baat programme on Akashvani tomorrow at 11 AM. It will be the 136th episode of the monthly radio programme. The programme will be broadcast across the entire Akashvani and Doordarshan network, the AIR News website, and the NewsOnAir mobile app. It will also be live-streamed on the YouTube channels of AIR News, DD News, the Prime Minister’s Office (PMO), and the Ministry of Information and Broadcasting. Akashvani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast. Desk 9



**MISSION BHAGIRATHA :** Panchayat Raj Minister Seethakka instructed Mission Bhagiratha officials to stay vigilant and tackle El Niño-induced water challenges using effective planning. During a high-level review meeting, officials assured that reservoirs hold sufficient water for 100 days under a comprehensive action plan. The Minister directed officials to inspect ground situations, ensure prompt pipeline repairs, prioritize drinking water under 16th Finance Commission

funds, and optimize local resources through rainwater harvesting. She mandated weekly field visits, especially in tribal areas, and regular reviews with local representatives to prevent shortages. Emphasizing zero tolerance for negligence, she urged proactive public updates via community WhatsApp groups. Desk 10

**RAMACHANDER RAO :** BJP Telangana State President Ramachander Rao stated that the Central Government had already enacted a law in 2024 regarding question paper leaks and is now set to amend it. He highlighted that under the proposed changes, those responsible for paper leaks will face ten years of imprisonment along with a fine of 15 crore rupees. He also mentioned that fast-track courts have been established to handle such cases. Expressing his appreciation, Ramachander Rao extended his gratitude to Prime Minister Narendra Modi for introducing such stringent measures to combat examination malpractices. Desk 8

**SIRCILLA :**Under DSP Nagendrachari, a community contact program was held in Rajiv Nagar, Sircilla, to maintain law and order. Police seized 60 vehicles lacking proper documents, registered a case over an illegal belt shop seizing liquor, and gathered resident details. Citizens were urged to install CCTV cameras, report suspicious activities, and provide leads on drugs confidentially. Sircialla Rajanna 5

**Pratima Singh:** Medak District Collector Pratima Singh inspected the construction of the Young India Integrated Residential School in Ramayampet, being built at a cost of 200 crore rupees. Prioritizing quality education, she instructed officials to deploy additional workers, maintain high standards, and adhere to a strict plan to complete the facility before the upcoming academic year. Medak 5



**SP ROHIT RAJ :** Bhadradri Kothagudem District SP Rohit Raj IPS briefed female police staff on implementing the "Police Akka" program to strengthen safety for women and girls. Female constables were instructed to regularly visit schools, build rapport with students, and raise awareness regarding cybercrime, POSCO laws, drugs, ragging, and child marriage while coordinating swiftly with SHE Teams. Bhadradri Kothagudem 6

**SC, ST Commission:** Telangana SC, ST Commission Chairman Bakki Venkataiah visited the family of murder victim Karre Sunitha in Chintalapeta, Jagtial district, promising swift justice. He ordered officials to provide compensation and

rehabilitation while expediting trial through a fast-track court. Earlier, he offered special prayers at Kondagattu Anjaneya Swamy Temple for state prosperity and abundant rainfall for farmers. Jagtial 6

**ASHISH SANGWAN :** Kamareddy Collector and Principal Census Officer Ashish Sangwan directed field staff to ensure utmost accuracy, quality, and transparency while collecting data for the District Census Handbook. Emphasizing that the handbook serves as a benchmark for socio-economic and administrative details, he instructed officials to cross-check records, coordinate with departments, and submit error-free reports within the set deadline. Kamareddy 6

**PONGULETI :** Minister Ponguleti Srinivas Reddy launched a dedicated helpline 040-24603572 to assist applicants regarding the Indiramma Towers housing scheme in the CURE area. Designed for low-income families residing in CURE for at least ten years with an annual income under ₹6 lakh, the initiative aims to construct 7,680 flats in 16 constituencies during its first phase. Applicants only require an Aadhaar number to apply online or via MeeSeva and must pay a refundable ₹10,000 EMD through UPI or net banking. Homes will be allocated through a transparent lottery system. Desk



**BEAUTIFICATION :** Telangana Minister Ponguleti Srinivas Reddy dismissed claims of a slump in the real estate sector, citing a 40 percent rise in flat sales. Highlighting key infrastructure initiatives like the Musi riverfront beautification and Metro expansion, he emphasized the government's commitment to both urban development and providing Indiramma housing for the poor. Desk 5

**WEATHER :** The weather forecast for Telangana from July 25 to July 29, 2026, predicts light to moderate rain or thundershowers at isolated places across the state. Additionally, a warning has been issued for strong surface winds reaching speeds of 30 to 40 kmph in isolated pockets across all districts during this period. Desk 4

**VANA MAHOTSAVAM :** As part of the prestigious Vana Mahotsavam program, the Hyderabad Metropolitan Development Authority is distributing five free

saplings, including three fruit-bearing and two medicinal or ornamental plants, to each household, targeting one lakh families this year. NGOs, welfare associations, and voluntary organizations can participate by contacting Assistant Director of Horticulture D. Chakrapani at HMDA, Ameerpet. Desk 6

**SARNATH :** The ancient Buddhist site of Sarnath has been inscribed on the UNESCO World Heritage List. Culture and Tourism Minister Gajendra Singh Shekhawat has described it as a defining moment for India's cultural heritage. In a social media post, Mr Shekhawat said that Sarnath is a timeless beacon of peace, wisdom, and compassion. He said that it reflects the profound spiritual and philosophical contributions of Indian civilisation to humanity. Mr Shekhawat said that the inscription reaffirms the nation's enduring role as a cradle of ideas that continue to inspire the world across generations. NSD 8

**VATTIVAGU PROJECTS :** State Library Chairman Riyaz inspected the Komaram Bheem and Vattivagu projects in Asifabad district and assessed their water levels. Noting that water levels remain below capacity due to El Niño conditions, he advised farmers to follow agricultural guidelines. He assured that necessary repair funds would be discussed with the state government to support local farmers. Komaram Bheem 6

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 25th July, 2026**

**MSV:BL (Released at 17:20) PAGE NO: 05**

**HEADLINES:**

1. Dharmendra Pradhan Resigns as Education Minister, Expresses Grief Over Student Protests Prior to Resignation

2. Bandi Sanjay Reaffirms Party Ideology Following Union Minister Dharmednra Pradhan's Resignation

3. Minister Seethakka Directs Officials to Tackle El Niño Water Challenges in Telangana

4. Minister Ponguleti Srinivas Dismisses Real Estate Slump Claims Citing Sales Growth

5. Ancient Buddhist Site of Sarnath Inscribed on UNESCO World Heritage List

**ORDER**

PRADHAN RESIGNATION – BANDI SANJAY – MANN KI BAAT – MISSION BHAGIRATHA – RAMACHANDER RAO – SIRICILLA – PRATIMA SINGH

**BREAK**

SP ROHIT RAJ – PONGULETI – ASHISH SANGWAN - SC, ST COMMISSION – BEAUTIFICATION – VANA MAHOTSAVAM – SARNATH – VATTIVAGU PROJECTS- WEATHER – OHER ITEMS IF ANY …..